# India strongly condemns the attack at a Mosque in Kunduz, Afghanistan

October 11, 2021

## ఆఫ్ఘనిస్థాన్‌లోని కుందుజ్‌లో మసీదుపై దాడిని తీవ్రంగా ఖండించిన భారత్

అక్టోబర్ 11, 2021

ఆఫ్ఘనిస్థాన్‌లోని కుందుజ్‌లో షియా మసీదుపై ఉగ్రవాద దాడిని భారత్ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ ఘటనలో 100 మంది పైగా ఆఫ్ఘన్ పౌరులు ప్రాణాలు కోల్పోయారని, పలువురు గాయపడ్డారని వార్తలు వచ్చాయి.

బాధితుల కుటుంబాలకు ఈ కష్టకాలంలో మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

ఉగ్రవాదానికి వ్యతిరేక పోరుకు భారత్ కట్టుబడి ఉంది. ఆఫ్ఘనిస్థాన్‌లో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం సాగించాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటిస్తోంది. ఈ కష్టకాలంలో ఆఫ్ఘనిస్థాన్ ప్రజలకు భారత్ సంఘీభావం ప్రకటిస్తోంది. ఈ దాడికి కారకులైన వారు గుర్తించబడతారని, బాధితులకు సత్వరం న్యాయం చేకూరగలదని ఆశిస్తోంది.

**న్యూఢిల్లీ**

**అక్టోబర్ 11, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.